ISSN 0971-278X

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

మే 2012

వెల: రూ. 10



348

జనసాహితి

కథలు : గౌరీశంకర్; వంగర లక్ష్మీకాంత్

పరిచయం : సి.వి. "కుల వ్యవస్థ"

సమీక్షలు : నాగసూరి, దిలావర్, గోపరాజు పుస్తకాలు

సంభాషణం : వర్ణము-కులము-జాతి

# దిష్టిబొమ్మ



దీర్ఘ కవిత

**సరిహద్దుల్లో** సైనికులు గస్తీ తిరుగుతుంటారు
సముద్రం మీద సెర్చిలైటు వెలుగుతూనే ఉంటుంది
శాటిలైట్లు ఆకాశంలో దేశానికి పహారా కాస్తుంటాయి
కాని,
గూట్లో కోడిగుడ్డు చప్పుడు కాకుండా మాయమైంది
ఈ జంతర్ మంతర్ డంకెల్ గారడీలో
వడిసెల రాయి గురితప్పి
పంట పొలాల మీద వలస పిట్టలు వాలాయి
జెండాలతో గంతలు కట్టి
మాయల ఫకీరు నూతన ప్రపంచాన్ని ఆవిష్కరించిననాడే
డాలర్ చీడపురుగై పచ్చదనాన్ని ఆక్రమించింది
కనికట్టు విద్యల్తో
వాడు ఎన్ని అద్భుతాల్నైనా సృష్టించగలడు
మంత్రదండాన్ని గిరగిరా తిప్పి
ఉన్నది లేనట్టూ, లేనిది ఉన్నట్టూ మాయ చేసి
జీవితాన్ని సరుకుగా మార్చి
దేశాలను కుక్కను చేసి ఈడ్చుకుపోతాడు
సాలెగూళ్ళు అల్లుకున్న పత్రహరితం మీద
వింతప్రపంచాల్ని సృష్టించి ఆకలితో ఆకలి తీరుస్తాడు
గారడి ముగిశాక
కనికట్టు విప్పకుండానే
నయావలస మిడతలదండును పొలాల్లో వదిలి
పచ్చదనాన్ని ఎరవేస్తాడు
వీడని కనికట్టు చిక్కుముడిలో
జీవితం కలై, కలే జీవితమై
ఏది కలో ఏది జీవితమో ఏది నిజమో
ఎంత తన్నుకున్నా అంతుపట్టదు
మొలకెత్తిన విత్తనం
విత్తిన చేతుల్నే మరచిపోయింది
చేతులు మనవి, చేతలూ మనవే
పండిన బంగారం ఏడు సంద్రాలు దాటి ఎగిరిపోతుంది
ఆకలి మనది, ఆర్తనాదమూ మనదే
మనం తింటే ఎవడి కడుపో నిండుతుంది
మంత్రదండ రాక్షస ఆకలికి
మన కడుపు పసిబిడ్డలా వెక్కిళ్ళు పడుతుంది
వాషింగ్టన్‌లో వర్షం పడితే
ఇక్కడ మన భూములు ఏరువాకలై
విత్తునాటితే
ఏడు సంద్రాల కవతల కాపు కాస్తుంది
ఇది కలో, నిజమో, ఎంత చించుకున్నా అంతుపట్టదు
చచ్చేదాకా ఈ కనికట్టు వీడదు
చచ్చినా దిష్టిబొమ్మ నిజం చెప్పదు
నేను ఏం మాట్లాడుతున్నానో
ఎవరి గురించి మాట్లాడుతున్నానో
దేన్ని గురించి ఆందోళన చెందుతున్నానో
నీకు అర్థం కావటం లేదు కదూ!
పాము కరిస్తే బతకొచ్చు
కుక్క కరిచినా బతకొచ్చు
గాట్ కరచిందో అంతే సంగతులు
అది పేటెంట్ కోరల్తో ట్రిప్ పంజాతో
త్రినాట్ వన్ నాలుకతో
తృతీయ ప్రపంచ దేశాల గుండెలు చీల్చి
నొప్పిలేకుండా నెత్తురు తాగుతుంది
వాడున్నాడే ఆ మాయల ఫకీరుగాడు
వాడు పుడుతూ పుడుతూనే
ఐ.ఎం.ఎఫ్, వరల్డ్ బ్యాంకుల
గారడి సరంజామాల్ని వెంట తెచ్చుకున్నాడు
వాటితో కనిపించని యుద్ధాలు సృష్టిస్తాడు
యుద్ధాలిప్పుడు భూమ్మీదో, ఆకాశంమీదో జరగవు
సంపదలమీద, సహజ వనరులమీద,
మనిషి ఆలోచనలమీద, బలహీనతలమీద జరుగుతాయి.
పారిస్ గులాబి నెత్తురు తాగిన మంత్రదండం
ఉరుగ్వేలో రూపం మార్చుకున్నప్పుడే
కుట్ర వడ్లగింజలో జొరబడింది
మాయలఫకీరు శాంతిదూతగా మారినప్పుడే
మూడవ ప్రపంచయుద్ధం
నా దేశం నెత్తిన ప్రపంచవాణిజ్యమై కూర్చుంది
స్వేచ్ఛావాణిజ్యంలో
మనం వాడి సరుకులకు నగిషీలమై మెరుస్తుంటే
కుట్ర అంతర్జాతీయ సంతై
దేశాలను అమ్మకానికి పెట్టింది
చెమట చుక్కమీద
ఎవ్వరికీ అంతుపట్టని కొత్త శ్రమవిభజనల్ని గీసి
మనిషి నుండి దేశాన్ని విడదీసి వెంటాడుతుంది
ఇది కత్తిగాటును మించిన డంకెల్‌గాటు!
నువ్వూ, నీ దేశం నీ జాతి
చచ్చేదాక గాయం కనిపించదు
మనిషి మరణించిన దాఖలాలూ కనిపించవు
బానిసత్వం రంగు రంగులుగా విస్తరించి
ప్రపంచ భాషలన్నీ, లిపులన్నీ కొట్టుకుపోయి
చివరికి మిగిలిన మూడే అక్షరాలు-డంకెల్
డంకెల్!
నీ అసలు పేరు చీకటి
మాయల ఫకీర్ !
నీ స్వేచ్ఛా వ్యాపారంలో
స్వేచ్ఛ ఓ నాటకం
దోచుకు తినటమే అసలు నిజం

పి.విద్యాసాగర్

(ఇంకావుంది)

visit us @ www.prajaasaahithi.com

జనసాహితి ప్రచురణ

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

సంపుటి : 35 సంచిక : 10 **348** మే, 2012

గౌరవ సంపాదకుడు
నిర్మలానంద

ప్రధాన సంపాదకుడు
**కొత్తపల్లి రవిబాబు**
సంచారవాణి: 9490196890
ravibabujs@yahoo.co.in

జనసాహితి ప్రధాన కార్యదర్శి చిరునామా:
**దివికుమార్,**
divikumar1949@yahoo.com
8/28, సిమెంటు ఫ్యాక్టరీ పోస్టాఫీసు వెనుక,
లోటస్ ల్యాండ్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520 003
ఇల్లు: 0866-2538890 సెల్లు: 9440167891

రచనలు, పుస్తకాలు పంపవలసిన చిరునామా
**పి.ఎస్.నాగరాజు,**
సంపాదకుడు
7-15-17, న్యూ కాలనీ,
ప్రశాంతి విద్యానికేతన్ ఎదురుగా,
శ్రీకాకుళం-532001,
సంచారవాణి: 9441913829

| | |
|---|---|
| వ్యక్తులకు సం॥ చందా | రు. 120-00 |
| ఐదేళ్లకు | రు. 600-00 |
| పదేళ్ళకు | రు. 1000-00 |
| సంస్థలకు సం॥ చందా | రు. 200-00 |
| విదేశాలకు సం॥ చందా | 50 డాలర్లు |

చందాలు పంపవలసిన చిరునామా :
28-9-1, జలీల్‌వీధి,
అరండల్ పేట, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ-520002
ఫోన్: 98486 31604

**చందాలు, విరాళాలు**
మనియార్డరు, డి.డి.ల ద్వారా పంపండి.
చిరునామా స్పష్టంగా తెలియ జేయాలి.
డి.డి.లపై 'ప్రజాసాహితి, విజయవాడ' అని రాయండి

ముఖచిత్రం : శివసాగర్ అమరత్వం కవితకు అలెగ్జాండర్ చిత్రం
2వ అట్ట : దిష్టిబొమ్మ -10 (దీర్ఘకవిత), పి. విద్యాసాగర్
3వఅట్ట : అనంతరావు, నాగరాజు కవితలు
4వఅట్ట : శివసాగర్ కవితలు


| | | | |
|---|---|---|---|
| ✦ సంపాదకీయం | : 'మేడే' స్ఫూర్తి | | 3 |
| ✦ కథలు | : నివురుగప్పిన నిప్పులు | - గౌరీశంకర్ | 11 |
| | : ఆసీలు | - వంగర లక్ష్మీకాంత్ | 29 |
| ✦ పరిచయవ్యాసాలు | : సి.వి. రచన "మధ్య యుగాల్లో కులవ్యవస్థ" | - ఏ.ఎన్.నాగేశ్వరరావు | 5 |
| | : "టిపూ సుల్తాన్" | - సయ్యద్ నశీర్ అహమ్మద్ | 33 |
| ✦ సమీక్షలు | : నాగసూరి వేణుగోపాల్ 'మీడియా స్కాన్' | - సమత | 15 |
| | : గోపరాజు నాగేశ్వరరావు కథలు | - చెరుకూరి సత్యనారాయణ | 16 |
| | : పరిసర కతెగలు | - వివినమూర్తి | 23 |
| | : దిలావర్-ప్రపంచ సాహిత్య వీధుల్లో... | - దుప్పల రవికుమార్ | 31 |
| | : కె.ఎల్.వి.ప్రసాద్ 'అస్త్రం' కథలు | - బి.వి.ఎన్.స్వామి | 41 |
| ✦ సంభాషణం | : వర్ణము-కులము-జాతి | - ప్రజాసాహితి | 42 |
| ✦ కవితలు | : డా॥రాధాశ్రీ(10), బెల్లంకొండ వీరాంజనేయులు, బోరెడ్డి మధుసూదనరెడ్డి(14), ఉప్పెన(17), పిల్లి వాసు(19), నాగాస్త్ర(26) , తమ్మినేని అక్కిరాజు(28), సప్రం గణేష్‌బాబు(32), నిర్మలానంద అనువాదం(41), డేవిడ్ లివింగ్‌స్టన్(44), మా.శ్రీ.రాజు(46) | | |
| | : మేడే కవితలు | - సింగంపల్లి అశోక్‌కుమార్ | 48 |
| ✦ స్పందన | : సరస్వతీ కటాక్షం లేకపోతే... | - డి.ఆర్. ఇంద్ర | 18 |
| ✦ ధారావాహికలు | : పాశ్చాత్య సాహిత్య పరిచయం-22 'ఒక రాడికల్...'- అప్టన్ సింక్లయిర్. అనువాదం: ముక్తవరం పార్థసారథి | | 37 |
| | అనువాద నవల : హిరోషిమా-9 రచన: రోమన్‌కిమ్-అను : కొడవటిగంటి కుటుంబరావు | | 20 |
| ✦ శీర్షికలు | : సాహిత్య పత్రికల ప్రారంభ సంపాదకీయాలు - 27 'ప్రస్థానం' | | 24 |
| | : వాడని మందారాలు: అమ్మా! | - శివసాగర్ | 4 |
| | : బాలసాహితి: -మహాకవి శ్రీశ్రీ పై బాలల కవితలు | | 24,25 |
| | : మన తెలుగును రక్షించుకుందాం విశ్వవిద్యాలయాలు: సంస్కృత, మాతృభాషలు - గురజాడ అప్పారావు | | 27 |
| | : కలగూరగంప: పాకిస్తాన్ డైరీ | - జాహిదా హినా | 45 |
| | : సంతాపం: శివసాగర్ స్మృతికి | | 4 |
| | : చైతన్యవాహిని | | 46 |
| | : ఈ పుస్తకాలు అందాయి | | 47 |
| | : ప్రజాసాహితి భవన నిధి | | 2 |


డి.టి.పి., కవర్ కలర్ డిజైన్ : ప్రగతి గ్రాఫిక్స్, విజయవాడ

సంపాదకీయం

# నూతన ప్రజాస్వామిక సంస్కృతీ నిర్మాణానికి చైతన్య స్ఫూర్తి 'మేడే'!

"రైతు, కాళ్ళను భూమిమీద నిలదొక్కి నిలుచుంటాడు. ...భూమి తనది కాకపోయినా రైతు దానిమీద నిలబడతాడు. దానికి సన్నిహితంగా ఉంటాడు. కానీ ఫ్యాక్టరీ కార్మికుడు పక్షిలాంటివాడు. అతనికి నా అన్న స్థలముండదు. ఇల్లూ, వాకిలి ఉండదు. ఇవ్వాళ ఇక్కడ వుంటాడు. రేపెక్కడికో పోతాడు. ఆడది కూడా అతడినొకచోట ఉండేటట్లు చెయ్యలేదు. కాస్తంత ఆమెతో తగాదా వస్తే, ఆమెను వదిలేసిపోతాడు. ఉన్నదానికన్నా మేలైన పనికోసం వెతుక్కుంటూపోతాడు. కానీ రైతు మాత్రం తాదు తెంచుకొనిపోడు. ఉన్నదాన్ని బాగుచేసుకోవాలని తంటాలు పడతాడు".

**(గోర్కీ "అమ్మ" నవల పేజి 159).**

మానవసమాజానికి 'శ్రమ' మూల ఆధారం. శ్రామికశక్తితోనే మానవ సంస్కృతి వికసించి ముందడుగు వేస్తోంది. కానీ, ఉత్పత్తి సాధనాలు భూస్వాయుల, పెట్టుబడిదారుల ఆధిపత్యంలో ఉన్నంత కాలం, 'సొంత ఆస్తి'ని పాలనాపద్ధతులూ, చట్టాలూ పెట్టుబడిదారీ విధానపు కొమ్ముకాస్తున్నంతకాలం నిర్మాణాత్మకమైన 'శ్రమ' బండచాకిరీగా మారి, శ్రామికుడు పరాయీకరణకి గురవుతాడు.

'పని' కష్టజీవిని లాలించే చల్లని తల్లి ఒడికాకుండా, పళ్ళచక్రాల మధ్య నుజ్జునుజ్జు చేసే కర్కశ రాపిడి అయిన దగ్గర–రోజుకి 18–20 గంటల తరబడి చాకిరీ కొలిమిలో కుతకుతలాడిపోయిన నాడు– రోజుకి ఎనిమిది గంటల పనివిధానంకోసం చికాగో కార్మికుల 1886 మే 1 ఉద్యమం, ప్రపంచవ్యాపితమై పెల్లుబికింది. **"నీ వర్గం శ్రేయస్సే నీ దేశం శ్రేయస్సు. కష్టించే జనావళికి దేశపు సరిహద్దు లేల. ప్రపంచ కార్మికులంతా ఒకేతల్లి బిడ్డలురా. ప్రపంచ కార్మికులంతా ఒకే కొమ్మ పువ్వులురా"!! (శివసాగర్).** 'పెట్టుబడి' పెరిగినకొద్దీ, కార్మికవర్గం పెరుగుతూ వుంటుంది. శ్రామికుల చలనానికి ఆంక్షలు విధించే పెట్టుబడి, దేశాల సరిహద్దులను ఖాతరు చేయదు. అమ్మకపు సరుకులై భూగోళం అంచులదాకా విహరిస్తుంది. వలస రాజ్యాలుగా దేశాలకు దేశాలను తన గుప్పెట్లో బిగిస్తుంది. ద్రవ్య పెట్టుబడి ఎగుమతిదారై మట్టికాళ్ళ మహారాక్షసిలా వికటాట్టహాసంచేస్తుంది. తన సంక్షోభాల అంటువ్యాధులను ప్రపంచీకరణగావిస్తుంది. ఇతరుల ఇంధన సంపదలన్నీ తనవేనంటుంది. బడుగుల "దేశమాత" గుండెల్ని తన ఆయుధ పరీక్షల 'గురి' చేసుకుంటుంది. నేటి ప్రపంచం అమెరికా–ఆర్థిక, సాంస్కృతిక పడగనీడలో ఉంది. ప్రపంచయుద్ధాల ఆయుధ బేహారిగా శవాలమీద డబ్బులేరుకొనే 'అగ్ర' రాజ్యంగా నిలబడిన అమెరికా ఆర్థిక సంక్షోభం వెనుక అసలు రహస్యం ప్రజోపయోగ సరుకుల 'ఉత్పత్తి' ఆధారంగాకాక 'చట్టా' (స్పెక్యులేటివ్) వ్యాపారంద్వారా సంపదలు పెంచుదామనుకోవటం.

'ఒక దళారీ పశ్చాత్తాపం' లో చెప్పినట్లు– "ఏ దేశమైనా కరెన్సీ ముద్రించాలంటే దానికి తగ్గ బంగారు నిల్వలు లేదా ఇంకేదయినా వనరులు ఉండితీరాలి. అమెరికా అటువంటి నియమాలు ఏమీ పెట్టుకోలేదు. బంగారంవంటి నియంత్రణలేవీ లేకుండా అమెరికా తన ఇష్టం వచ్చినన్ని డాలర్లు ముద్రిస్తుంది. ప్రపంచానికి డాలర్‌పై గల అచంచలమైన విశ్వాసమే దాని విలువను నిలబెడుతోంది". (పేజీ.156). బహుశా దాని ఆయుధబలంపై గల భయం కూడా!!

మానవ సమాజంలో ఏ దేశానికైనా 'శ్రమ' ఆధారిత ఆర్థిక నిర్వహణే మౌలిక విధానం కావాలి. ఈ కీలక సందర్భంలో ప్రజల పక్షం వహించే రచయితగానీ, కవిగానీ ఒక కీలక అంశాన్ని ఆకళింపు చేసుకోవాల్సి వుంది. "పాత భావాలతోనూ, సనాతనులతోనూ, అభివృద్ధి నిరోధక శక్తులతోనూ ప్రజలు జరిపే పోరాటాల్లో స్వయంగా పాల్గొని వాళ్ళతో ముందుకు సాగాలి. అంతేకానీ పైపైన పరిశీలిస్తూ, స్వంత గొప్పలు చెప్పుకొంటూ, తన ప్రగతితత్వాన్ని చాటుకోడానికి ప్రజల పూసెత్తేవాడు రచయితే కాదు". **('జీవితం–రచన' టింగ్‌లింగ్).**

కార్మికవర్గ చైతన్యమంటే కార్మిక–కర్షక ఐక్యత జీవగర్రగా సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతులను ఎదుర్కోగల వర్గాలనన్నిటినీ సంఘటిత పరచగలిగినది.

**"బిగి పిడికిలి కార్మికుడే నవజగతికి కర్ణధారి**
**మహితాత్ముడు కార్మికుడే నక్షత్ర కిరీటధారి" – (శివసాగర్)**

ఇంకొక మాటలో చెప్పాలంటే–
గాయపడిన ప్రతి ఇంటినుండి
దోసెడు కన్నీటిని తీసుకురా
పెను ఉప్పెన పుట్టిద్దాం!
కనిపించని కుట్రల కొలిమిలో
కాలుతున్న బతుకుల్ని పిల్చుకురా
ఆయుధాల్ని నిర్మిద్దాం!
యుద్ధాన్ని హతమార్చే నిజమైన శాంతికోసం
అసలు యుద్ధాన్ని గానంచేద్దాం.

ఈ నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పూర్తిచేసుకుని, సామ్రాజ్యవాద ఉక్కు పిడికిలి నుండి బయటపడి – సామ్యవాద సమాజంకేసి సాగడానికి–కార్మికవర్గ దృక్పథాన్ని సాహిత్య సృజనలో పొదువుకొని, సాంస్కృతిక విప్లవాన్ని ముందుకు తీసుకుపోవాలి.

పరాయీకరణ చెందిన శ్రమ, విముక్తి కావాలంటే కాలంచెల్లిన వ్యవస్థలను రద్దుపరచటం, అవి సృష్టించిన ప్రజావ్యతిరేక సంస్కృతులను అశాస్త్రీయ భావజాలాల్నీ ఓడించటం తప్పనిసరి. అలాంటి సమస్త సాంస్కృతిక సంకెళ్ళను ఛేదించగల స్ఫూర్తిని మేడే నుండి పొందటం శ్రమజీవన సౌందర్యాన్ని ఆహ్వానించే వారి కర్తవ్యం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=804**

*** * ***

**Read the previous issues of Praja Sahiti @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=58**